# నేనెవరో తెలుసా?

రచన;
శ్రీ తుమ్మల దాదా రెడ్డి.

నీకేమాత్రం ఇంగిత జ్ఞానమున్నా, మానవత్వం అనేది నీలో ఏమూలనున్నా ఇలా చేయవు.

నేనేం చేస్తున్నా "సీ అండ్ ఎంజాయ్" అన్న పెద్దల మాట ప్రకారం చూసి ఆనందిస్తున్నాం.

"సిగ్గుమాలినోడా! ఆవిడ నీకేం కావాలో ఆలోచించావా?"

ఇవన్నీ కల్పితాలు ఎవరికి ఎవరు చెప్పు! కాలయాపనకోసం మనం కల్పించుకున్నవే ఈ వరసలన్నీ.

"అరేయ్ మూర్ఖత్వం నిన్నానరించింది నీకు ఎన్ని చెప్పినా తలకెక్కడంలేదు.

ఓ ఆత్మా ఆగు. నే చెప్పింది విని నీవు చెప్పు, అందరిలోకీ చొరబడిచూడు ఎవరిలో ఏముందో తెలుస్తుంది. ఈ లోకం అనే రంగస్థలంపై మసిలాంటి మనసుల తీయని మాటలతో కప్పి అంతా నటిస్తున్నారు. నీవేమో నేనేవరూ చేయంది చేస్తున్నట్లుమూర్ఖునిగాజమకడ్తున్నావ్.

"నీలాగే అందరూ అనుకుంటున్నావ్! కామెర్ల వ్యాధీ వాడికి లోకమంతా పచ్చగనే అగుపడుతుంది"

నీతనేమాట వాస్తవమో కాదో నేనెరుగను. కాని నీవు లోకం తీరు చూసి చెప్పు! సిస్టర్ సిస్టర్ అని తిరుగుతూ లోలో కలలుగనే అన్నలు అన్నయ్యా అంటూనే ఆశలు పెంచుకునే చెల్లెలు ఎంతమంది లేరు. దారితప్పిన మనసులను ఈ నాగరికత ముసుగు క్రింద ఎంతమందో ఉన్నారు. వారంతా మంచివారే!

"అయితే కావచ్చు కానీ నీకేం పాడు రోగం! తెలిసి తెలిసీ అందరిలా ఉన్నందుకు!

"ఎవరికి వారు నీలా అనుకుంటే మార్పువచ్చేదెలా?"

మార్పు గూర్చి యోచిస్తే మతిపోతుంది. చెప్పేదొకటి చేసేదొకటి. ఎవరికివారే మోసం చేసుకుంటున్న ఈ రోజుల్లో పరులకు మోసం చేయడానికి ఎవరు జంకుతారు. లోకం లోకం అని మనసు పాడుచేసుకోవటం తప్ప ప్రయోజనం లేదు!

"అలాగని నీకు నీవే మోసగించుకుంటావా! పిచ్చివాడా! నీ ఆలోచన మాను. పోనీ ఇదంతా ఎందుకుగాని నీవు ఆ అమ్మాయిని పెళ్ళాడుతావా?"

పెళ్ళాడేది ఎలా? ఇది సాధ్యమా! "దోషం కాదా స్త్రీని అలా ఊహించుకోవడం".

అది దోషమని నా మనసుకు తెలుసు. కాని వయసుకు తెలియదుగదా!

"మనసునూ వయసునూ అదుపులో ఉంచుకునే బుద్ధి నీకులేదా?"

లేదని నేనెలా చెప్పాలి! దానికి ఈ సమాజంలో తోడు ఎవరూ లేక నిద్రావస్థలో ఉందేమో? అబ్బా! ప్రశాంతత తొణికిన లాడే ఆ మోము చూస్తు కూర్చుంటే రోజులు నిముషాలుగా సాగిపోవా! ఆవిడను పొందేవాడు అదృష్టవంతుడే.

"వాడి అదృష్టం గూర్చి నీవేడ్వడమెందుకు, నీ దారిన నీవు వెళ్ళేదానికి"

ఎలా వెళ్ళాలి చెప్పు? దృష్టిమరల్చుకోలేక మ్రగ్గుతున్నా. నిన్నోమాట అడుగుతాను చెప్తావా?

"ఓ తప్పకుండా"

ఎల్లప్పుడూ...




26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188

"ఎమరాల్డ్" బనియన్లనే వాడండి.

నాది తప్పు అని ఒప్పుకుంటా! కాని నా అనుమానం నన్నాగనీయదు. ఆమె వేపకొక సారి క్రీగంట చూడడమెందుకు? కిలకిల నవ్వుతూ సయ్యాటలాడడమెందుకు? నాలాగే ఆమె కూడా ఆలోచిస్తోందో ఏమో!

"కావల్సిన వాడివికదా అని చొరవ తీసుకుంటే నీవు అడ్డదిడ్డంగా ఆలోచిస్తావా?"

అయినా నీకేం తెలుసు, నువ్వు మగ ఆత్మవి. ఆడ ఆత్మనడిగితే అసలు విషయం తెలుస్తుంది. నీవు ఊహించి చెప్పుతున్నావ్!

నీకెలా చెప్పాలో నాకు తెలియడంలేదు. ఏం మనిషివయ్యా నీవు?

అయ్యో చిత్రంగా ఉంది. నాలో ఉంటూ నేనేం మనిషినో నీకు తెలియదా! నేను ఇరవయ్యో శతాబ్దపు మనిషిని.

★



★

బాబ్ అండ్ బాబ్ ఆర్టు పిక్చర్స్‌వారి "ఓ మనిషీ తిరిగిచూడు" చిత్రంలో పేకేటి — జయవాణి

★

Edited and Published by A. N. Raghavachar, No. 6-B, Murugesa Mudali Street, Madras-600001.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 17 & 19, Badrian Street, Madras-600001.